తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ  ఆదివారం 14-04-2024  పేజీల్-12

# బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

## ప్రచారంలో కిషన్‌రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్13:** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి

మిగతా 2లో..



## పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రజలు బీఆర్ఎస్‌కు

# బుద్ధిచెప్పాలి

## ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,ఏప్రిల్13: కరీంనగర్ లోని డ్రైనేజీ త్రాగునీరు సమస్యలను తెలుసుకునేందుకు 21వ డివిజన్‌లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. 21 డివిజన్‌లో డ్రైనేజీ వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బండి సంజయ్ అన్నారు. బోర్ నీళ్లలో కూడా డ్రైనేజీ వాటర్ కలవడంతో నీరు దుర్వాసన కొడుతోందని ఆయన వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోనే ఉన్న 21వ డివిజన్లో అభివృద్ధి పనులను కార్పొరేషన్ ఆదిమరిచిందన్నారు. 21 డివిజన్ పాకిస్తాన్లో ఉందా బంగ్లాదేశ్ లో ఉందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో

మిగతా 2లో..

# ప్రజలు ఆదుకోవడంలో కాంగ్రెస్, బిజెపి విఫలం

## ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

## రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఏమయ్యింది

## ఎన్నికల ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



**మెదక్,ఏప్రిల్13:** ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, అలాంటి పార్టీలను లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు. మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల

మిగతా 2లో..

# ప్రణాళికా బద్ధంగా తాగునీటి సరఫరా

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

## ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా



హైదరాబాద్,ఏప్రిల్13: తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య

మిగతా 2లో..

# విలువల గురించి మాట్లాడడం కాదు..

## ముందు ఎమ్మెల్యేగా రాజీనామా చేయి కడియంకు మందకృష్ణ సవాల్

**వరంగల్,ఏప్రిల్13:** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి



మిగతా 2లో..

### పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రజలు బీఆర్ఎస్‌కు

# బుద్ధిచెప్పాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రతి కార్పొరేషన్ లో మిషన్ భగీరథ నీటి సప్లై ఉందంటూ కేసీఆర్ కేటీఆర్ వ్యాఖ్యలు అబద్ధమని, కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులలో పొట్టు పొట్టుగా పైసలు దండుకున్నారు బీఆర్ఎస్ నాయకులు అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు తెలివి లేనోళ్ళంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన అమరవీరులను అవమానించిన కేటీఆర్.. తెలంగాణ ప్రజలు తెలివి లేకనే పది సంవత్సరాలు మీకు అధికారం కట్టబెట్టారా.. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కళ్ళు తెరిచి పార్లమెంట్ ఎలక్షన్ లో టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలను తెలివిలేనోళ్లంటావా? కొట్లాడి తెలంగాణ సాధించి అధికారమిస్తే%ౌా%తెలివిలేనోళ్లంటావా? తెలంగాణ సొమ్మును దోచుకుని తెలివిలేనోళ్లంటావా? అమెరికాలో చిప్పలు కడిగిన నిన్ను మంత్రి చేస్తే ఇదేనా నువ్విచ్చే బహుమతి? తెలంగాణ ప్రజలారా%ౌా% బీఆర్ఎస్ ను ఈడ్చి తన్నండి.. తెలివిలేనోళ్లు మాత్రమే బీఆర్ఎస్ కు ఓటేయండి%ౌా% తెలివి ఉన్నోళ్లెవరూ బీఆర్ఎస్ కు ఓటేయకండి.. బీఆర్ఎస్ కార్యకర్తలారా%ౌా% మీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే 'క్విట్ బీఆర్ఎస్' అని బండి సంజయ్ అన్నారు.

### ప్రణాళికా బద్ధంగా

# తాగునీటి సరఫరా

మొదటిపేజీ తరువాయి..

తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను



పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కాగ్న నది ఇంటెక్ వెల్ నుండి కొడంగల్, యాలాల మండలంలోని గ్రామాలకు మంచి నీరు 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్, 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు 3.54 కోట్ల నిధులను మంజూరు చేయగా ఈ నిధులతో 1044 పంపు సెట్లు 495 చేతిపంపులకు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు.

# ప్రజలు ఆదుకోవడంలో కాంగ్రెస్, బిజెపి విఫలం

మొదటిపేజీ తరువాయి..

రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు



మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏనాడైనా జై తెలంగాణ అన్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేంద్రంలో పదేళ్లు అధికారం చేపట్టిన బీజేపీ తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అమర వీరులకు నివాళులు అర్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని హరీశ్ రావ్ ్ ÷ర్ అయ్యారు. వడ్లు కొనేవారు లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో తనను చూసే ప్రజలు ఓట్లు వేశారని రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కర-ువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్

హైదరాబాద్,ఏప్రిల్13: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కి చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శనివారం రామ్ చరణ్ అభిమానుల సోషల్ మీడియా పేజీలలో గ్రాడ్యుయేషన్ వేడుకలో నటుడు గౌరవ డిగ్రీని అందుకున్న కొత్త ఫొటోలను షేర్ చేశారు. ఇక ఈ వేడుకకి ఆయన ముఖ్య అతిథిగా కూడా అధ్యక్షత వహించాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొత్త వీడియోలో, రామ్ చరణ్ వేదికపై చీఫ్ గెస్ట్ మరియు విశ్వవిద్యాలయంలోని ఇతర గౌరవ సిబ్బంది నుండి గౌరవాన్ని అందుకోవడం కనిపించింది. రామ్ చరణ్ రెడ్ గ్రాడ్యుయేషన్ గౌనులో కనిపిస్తున్నారు. ఇక వేల్స్ విశ్వవిద్యాలయం యొక్క అధికారిక %శ% ఖాతా కూడా చరణ్ తో ఒక గ్రూప్ ఫోటోను పంచుకుంది. రామ్ చరణ్ 14వ వేల్స్ విశ్వవిద్యాలయం వార్షిక కాన్వకేషన్‌లో గౌరవ డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీని అందుకున్నారు.రామ్ చరణ్ 2007లో చిరుత సినిమాతో తెరంగేట్రం చేశారు. అప్పటి నుండి, తన కెరీర్‌లో మగధీర, ఎవడు మరియు ధృవ వంటి అనేక విజయవంతమైన చిత్రాలలో నటించారు. %ూా% రాజమౌళి దర్శకత్వం వహించిన %===% ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. నాటు నాటు ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్‌ను గెలుచుకుంది. ఇక రామ్ చరణ్ పనితనానికి నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సహా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులను అందుకున్నారు. ఇక ఇప్పుడు డాక్టరేట్ అందుకున్నారు. వేల్స్ విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో విశిష్ట వ్యక్తులను గుర్తిస్తూ గౌరవిస్తూ వస్తోంది. అందులో రామ్ చరణ్ వినోద పరిశ్రమలో చేసిన కృషికి గౌరవాన్ని అందుకుంది. ఇక రామ్ చరణ్ చంద్రయాన్, ఇస్రో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వీరముత్తువేల్‌తో కలిసి వేడుకలో పాల్గొన్నారు.

## విలువల గురించి మాట్లాడడం కాదు..

మొదటిపేజీ తరువాయి..



ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మా దిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.



## సిఎంఆర్ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు డెలివరి చేయాలి

– జిల్లా ఆధనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్13(ప్రజా జ్యోతి):** సీఎంఆర్ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం పరిగి మండలంలోని న్యూ ఇండియన్ రైస్, శివశక్తి రైస్ మిల్స్ ను అతను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖరీఫ్ 2023-24 రోజువారి సీఎంఆర్ మిల్లింగ్ సామర్థ్యంపై మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యం నిలువలను తనిఖీ చేశారు. రోజు వారి మిల్లింగ్ సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎఫ్.సి.ఐ సకాలంలో చేరవేయాలని మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు ఉన్నారు.

## పరిగి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

– పాల్గొనున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 13 : (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాకంచెర్ల నుంచి మిట్టకోడూరు వరకు నేడు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఈ ర్యాలీ కి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి హాజరు అవుతారని పరిగి మండల అధ్యక్షులు పర్శురామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో పరిగి మండల అధ్యక్షులు పర్శురామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ అలాగే ఇతర ముఖ్య నాయకులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు భారత రత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా రాకంచెర్ల నుంచి ర్యాలీగా బయలు దేరి పరిగిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, మిట్టకోడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పరిగి, పూడూరు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యాలని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి





**దోమ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేకల బసమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మ-రణించారు. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల యాదయ్య,గోవర్ధన్,మేకల నర్సింలు, నారాయణ, శ్రీశైలం, బాబయ్య, సాయిలు, వెంకట్, రాములు, బుసని ఆంజనేయులు, సైదుపల్లి వెంకటయ్య, సైదుపల్లి యాదగిరి, భీమయ్య, మేకల ఆంజనేయులు, రమేష్, బాలరాజ్, మైభయ్యా, శివకుమార్, సైదుపల్లి నర్సింలు, మారేడిపల్లి ఆంజనేయులు, బి బాలయ్య, మల్లయ్య, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

– వాల్ పోస్టర్‌ను తాండూర్ డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:-** నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ను తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాండూర్ డిఎస్పీ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ని ప్రజలు రైతులకు ప్రస్తుత వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల చైతన్య పరిచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ గోపాల్ సిబ్బంది అమర్నాథ్ రెడ్డి సునీల్ కుమార్ మధు సుధన్ రెడ్డి, ఉన్నారు.



# లాడ్జిలో ఓ వ్యక్తి మృతి

– మానసిక వేదన అనారోగ్య సమస్యలే కారణం

– పట్టణ ఎస్ఐ కాశీనాథ్



**తాండూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలోని అవేక లాడ్జ్ లోని రూం నెంబర్ 103 లోని బాత్రూంలో తనకు తానుగా పంచతో ఎగ్జిస్టింగ్ , ఫ్యాన్కు ఉరివేసుకొని మృతి చెందినట్లు తాండూరు పట్టణ ఎస్సై కాశీనాథ్ వెల్లడించారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే కొడంగల్ మండలం టేకులకోడు గ్రామానికి చెందిన దంకూర్ చిన్న శామప్ప( 63) సంవత్సరాల వ్యక్తి శు క్రవారం రోజు తనకు ఆరోగ్యం బాగాలేదని ఇంట్లో చెప్పి తాండూరు పట్టణంలోని ఓ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని వస్తానని రావడం జరిగిందని చెప్పారు. లాడ్జ్ నిర్వాహకులు తెల్పిన సమచారంతో విషయం తెల్సుకున్న మృతుని భార్య బందువులు తాండూరు కు రాగ ఆత్మహత్యకు గల కారణాలను ఫిర్యాదురాలతో విచారించారని పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు ఏడాది క్రితం ప్రమాదవశాత్తు చనిపోగా చిన్న కూతురు ప్రేమ వివాహం చేసుకోవడంతో మానసిక వేదనకు గురై ఆరోగ్యం కూడా బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తనకు తానుగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. భర్త ప్రతిపట్ల ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య దంకూర్ ఆశమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగిందని పోలీసులు వివరించారు.

## కొడంగల్‌లో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిరుద్యోగుల వేడుకోలు





**కొడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన కోడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గా గెలిచి ము ఖ్య మం త్రి గా కొనసాగుతున్న ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ నిరుద్యోగులు విన్నవించుకుంటున్నారు. నిరుద్యోగులు మాట్లాడుతూ , ప్రభుత్వం మెగా డిఎస్సీ పేరిట గతంలో కంటే మరికొన్ని పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉచితంగా డీఎస్సీ కోచింగ్ సెంటర్ తో పాటు వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. ఎందుకంటే కోడంగల్ నియోజకవర్గ పరిధిలో చాలా మంది పేద,మధ్యతరగతి నిరుద్యోగ అభ్యర్థులు ఉన్నార ని వీళ్ళందరూ హైదరాబాద్ వెళ్లి చదువుకొనే ఆర్థిక స్థోమత లేకపోవడంతో పేద,మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతున్నారని, కొడంగల్ నియోజకవర్గం వెనుకబడి ఉన్నదని ఇక్కడ బతుకుదెరువు కు చాలా కష్టమని,ఇక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి కి పూర్తిగా అవగాహన ఉంది కాబట్టి కనీసం నిరుద్యోగులను దృష్టిలో ఉ ంచుకొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే తాండూర్ లో ఎమ్మెల్యే శ్రీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. కావున దయచేసి మన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మన నియోజకవర్గ కేంద్రంలో కూడా ఉచిత డీఎస్సీ తో పాటు పలు పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేయాలని ఇక్కడి నిరుద్యోగులు వేడుకుంటున్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకు 25000 రూ విరాళం

– తాండ్ర కాశీనాథ్ రెడ్డి

**నందిగామ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** మొగలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకి ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బుచ్చి గూడ గ్రామమాజీ సర్పంచ్ తాండ్ర కాశీనాథ్ రెడ్డి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి 25 వేల విరాళం పంపించారు. వారికి వారి కుటుంబానికి గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



### అంబేద్కర్ జయంతి సందర్భంగా

## క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న రామకృష్ణ



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వా జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇజ్జత్ నగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో.పాల్గొన్న సీపీఐ రామకృష్ణ.. దళిత కుల పోరాట సంఘం రాష్ట్ర కే వెంకటస్వామి.సిపిఐ రంగారెడ్డి జిల్లా.సమితి సభ్యులు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి.చందు యాదవ్. దళిత కుల పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు.కూన కాసిం. ఇజ్జత్ నగర్ శాఖ కార్యదర్శి వెంకటేష్. ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కూన సుధాకర్ ఇజ్జత్ నగర్ శాఖ సహాయ కార్యదర్శి దేవేందర్ యాదవ్. ఏఐఎస్ఎఫ్ శేలింగంపల్లి మండల కార్యదర్శి టి అజయ్ ఈ టోర్నమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..!

### – బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్



నందిగామ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి..!

### – ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనొల్ల రవికుమార్ మాదిగ



నందిగామ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాల ర్యాలీను విజయవంతం చేయాలని షాద్నగర్ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పెంటనొల్ల రవికుమార్ మాదిగ అన్నారు. అంబేద్కర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజల దాహాన్ని తీర్చాలనే ఆలోచన గొప్పది..!

### – షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




నందిగామ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చాలనే ఆలోచన చాలా గొప్పదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్నగర్ పట్టణంలోని 27వ వార్డులో కాంగ్రెస్ నాయకులు మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల్లో ఉండే సేవకులు భవిష్యత్తులో నాయకులు అవుతారని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ గౌడ్, చెన్నయ్య, అశోక్, మోహన్, శ్రీధర్, మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి..!

### – ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనొల్ల రవికుమార్ మాదిగ

కొత్తూరు ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాల ర్యాలీను విజయవంతం చేయాలని షాద్నగర్ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పెంటనొల్ల రవికుమార్ మాదిగ అన్నారు. అంబేద్కర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజా ఆశీర్వాద యాత్ర మంచి ఆదరణ లభించింది: కొండా



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యిందనీ చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.యాత్ర చివరి రోజు సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ కు ముందు ప్రజలందరి ఆశీర్వాదం తీసుకోవడానికే యాత్రను చేపట్టానన్నారు.కానీ ఈ యాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు. యాత్రలో భాగంగా గ్రామాలకు వెళ్లిన తనకు మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారన్నారు.వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజలందరి ఆదరాభిమానాలను చూశాక తాను 3 లక్షల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నేతలను వేధించిన రంజిత్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైరయ్యారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు.దీంతో వారంతా ఇప్పుడు రంజిత్ రెడ్డికి సహకరించడం లేదన్నారు.ఓటమి భయం పట్టుకోవడంతో రంజిత్ రెడ్డి కులాలు,మతాల పేరిట ఓట్లు అడుక్కుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో లో చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని బీజేపీ ముఖ్యనాయకులు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తప్పిపోయిన బాలుడిని

## తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు

### – గంట వ్యవధిలో ఛేదించిన మాదాపూర్ పోలీసులు



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): ఆడుకుంటూ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం (13.04.2024) రోజున మధ్యాహ్నం 1 గంటల సమయంలో 3 వయస్సు ఉన్న ఒక బాబు, పేరు మాస్టర్ జే.హరిశ్వ తండ్రి మహేష్ గ్రామము కొండాపూర్,ఇంటి నుండి తప్పిపోయాడు. సదరు బాబు కొండా పూర్ లో ఉన్న వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా,అదే సమయము లో అటుగా వెళుతున్న బాటసారి రాజశేఖర్ బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు.మాదాపూర్ డిసిపి డాక్టర్ జి వినీత్, ఐపీఎస్.,సూచనల మేరకు.. మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్ మరియు సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు సేకరించి, గంట వ్యవధిలో బాలుడిని వారికి తల్లిదండ్రులకు అప్పగించటము జరిగినది. ఈ సందర్భంగా వెంటనే స్పందించి బాలుడిని, పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని మాదాపూర్ డిసిపి అభినదించారు.

## రాములవారి కల్యాణకి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు హాజరుకావాలని ఆలయ పండితుల ఆహ్వానం



కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి గ్రామంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయం లో ఈ నెల 17 జరిగే నవాహ్నిక బ్రహ్మోత్సవ ప్రయుక్త శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రావాల్సిందిగా కూకట్ పల్లి నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి రాములవారి ప్రసాదం మరియు ఆశీర్వాదాలు, అందజేసి రాములవారి కళ్యాణ ఆహ్వాన పత్రిక ను రామాయల వేదపండితులు అందజేశారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

### – వర్కోలు రంగరాజ్యము



చిన్నకోడూర్ ,ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి): మండల పరిధి పెద్దకోడూర్ గ్రామంలోని కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో సుల్తాన్ రాజు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం బాధా కరమైనటు వంటి విషయం అన్నారు.ఈ సందర్భంగా వర్కోల్ రంగరాజ్యము మాట్లాడుతూ నా నెల జీతం 20 వేల రూపాయలు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి సుల్తాన్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామల మధు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సంతోష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రేపాక రాజు, సురేందర్, స్వామి, శ్రీను,సందీప్ శ్రీహరి ,శ్రీశైలం, కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

# చేవెళ్ల సబకు తరలిన కూకట్‌పల్లి బిఆర్ఎస్ నేతలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం చేవెళ్ల లో తలపెట్టిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. మే నెల జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు కార్పొరేటర్ జూపల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి ,టీ. పద్మ, కె.పద్మ తదితరులు భారీగా తరలి వెళ్లారు.

# కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్‌జి రంజిత్ రెడ్డికి మీ ఓటు వేసి గెలిపించండి

## – వి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** 2వ రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్,ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్.పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సోదరి వారి తనయుడు.జి.రాజ్ ఆర్యన్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్,ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# సిపిఎం విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

## – సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య



**యాచారం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** రేపు గునుగల్ ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య కోరారు. యాచారంలో శనివారం అంజయ్య మాట్లాడుతూ.. రేపు ఉదయం 10 గంటలకు సమావేశం జరగనుందని సమావేశంలో భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపును కాంక్షిస్తూ కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అభ్యర్థితోపాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొననున్నారని సమావేశంలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి

# గజ్వేల్ నుండి భద్రాచలం బయల్దేరిన గోటి తలంబ్రాలు



**రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** శ్రీరామనవమి నాడు భద్రాచలంలో కన్నుల పండుగగ జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి గజ్వేల్ నుండి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు గోటి తలంబ్రాలను లక్షల మంది భక్తులచే పూర్తి చేయించి శనివారం నాడు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రాచల దేవస్థానానికి బయల్దేరారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ 150కిలోల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టి లక్ష మంది భక్తులే లక్ష్యంగా ప్రతి భక్తునిలో రామభక్తిని మేల్కొలిపి గోటి తలంబ్రాలలో పాలు పంచుకునేలా చేశామన్నారు. సోమవారం నాడు భద్రాచల దేవస్థాన అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

## – రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానన్నారు అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని శనివారం హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్, హెచ్ఎంటి శాతవాహన, హెచ్ఎంటి హిల్స్, నాగార్జున హెూమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్ , కేశవ్ ,సీతారామరాజు , వీరాచారి, దేవ్ ,సునీల్ రెడ్డి, వీరు యాదవ్ , నాగరాజు కృష్ణ , బాలాజీ ,నర్సింగ్,సైదమ్మ ,జ్యోతి ,దుర్గ రాజేశ్వరి మొదలగువారితో రవి కుమార్ యాదవ్ లతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తానుఅని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని అన్నారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కుమార్ యాదవ్ కోరారు. 500 సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా, మొదలగువారు ఈ పాదయాత్ర పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి

# కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

## – ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేవెళ్ల లో జరిగే భారీ బహిరంగ సభ కు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు,సింధు ఆదర్శ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా ,బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి భారీ ర్యాలీతో బయలుదేరిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు.కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అని అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామ్రేడ్ బండి కృష్ణ ఆశయ సాధన కోసం పని చేయాలి

## – సిపిఎం మండలం కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** లోయపల్లి గ్రామ సిపిఎం మాజీ శాఖ కార్యదర్శి బండి కృష్ణ 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ నాయకులు పూలమాలు వేసి ఘనంగా జోహార్లు అర్పి%శీ%చారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు మాట్లాడుతూ.. చిన్ననాటి నుండి ఎర్ర జెండా చేతబట్టి గ్రామంలో య-ువజన సంఘం నాయకుడిగా, ప్రజా నాట్య మండలి కళాకారుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా పని చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చివరి వరకు పని చేసాడని గ్రామంలో వార్డ్ సభ్యుడిగా ఎన్నికై గ్రామ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నించి ప్రజల్ని ఐక్యం చేసి పోరాటం నడిపించారని అన్నారు. బండి కృష్ణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, గ్రామ శాఖ కార్యదర్శులు వెంకటేష్, మహేష్, మాజీ ఉప సర్పంచ్ జానీ గీత తదితరులు పాల్గొన్నారు

# రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాల ప్రదానం

## – ఘనంగా భారత్ ఆర్ట్స్ అకాడమీ 11వ వార్షికోత్సవం




**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ 11వ వార్షికోత్సవం పురస్కరించుకొని పలువురి కళాకారులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ బుల్లితెర నటుడు భవాని శంకర్, బుల్లితెర నటి జ్యోతి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ కుమార్, గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత లయన్ రమణారావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పలువురి మూవీ కళాకారులకు, నాట్య గురువులకు ఉగాది పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ శాస్త్రీయ కలలు మన వారసత్వ సంపదను వాటి పరిరక్షణకు నాట్య గురువులు, ప్రభుత్వాలు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. భారత్ ఆర్ట్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ నిర్వాహకుడు లయన్ రామారావు కళల పట్ల ఉన్న ఆసక్తితో ఎంతో మందికి శిక్షణ ఇచ్చి గొప్ప కళాకారుల తీర్చి తీర్చిదిద్దారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, స్వప్న శ్రీనివాస్, నాట్య గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జోగినాథుని జాతర





**అందోల్, ఎప్రిల్13 (ప్రజా జ్యోతి):** చారిత్రాత్మకమైన జోగిపేట పట్టణంలో వెలసిన జోగినాథుని జాతర ఈ శనివారం అట్టహాసంగా ప్రారంభమైనది. పది రోజులపాటు జరిగే ఈ జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు వేలాదిగా తరలి వచ్చి జోగినాథ స్వామిని దర్శించుకుంటారు. జాతర సందర్భంగా వచ్చిన భక్తులతో పట్టణంలో సందడి నెలకొంది. జోగినాథ స్వామి జాతరలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యావాచనం, గరుడ గంగా స్నానం వంటి కార్యక్రమాలు జోగినాథ స్వామి కమిటీ సభ్యులు ఘనంగా జరిపించారు. ఈ నెల15న రథ శిఖర స్థాపన, 18న రాత్రి 9:30 గంటలకు జోగినాథ స్వామి రథోత్సవం, 19న ఎడ్లబండ్ల ఊరేగింపు, 20న ఉదయం 5 గంటల నుంచి అగ్నిగుండ ప్రవేశం, 21న ఉదయం 11:24గంటలకు శివ పార్వతుల కల్యాణం, 22న సాయంత్రం 7 గంటలకు నక్షత్ర డ్యాన్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో చిన్నారుల నాట్య ప్రదర్శన, రాత్రి 12 గంటలకు లంకాదహనం, 23న అమ్మవారికి కుంకుమార్చన, మహారుద్రాభిషేకం, నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తారు. మొదటిరోజు జరిగిన గణపతి పూజలో ఆలయ కమిటీ సభ్యులు మరియు పట్టణ పెద్దలు పట్లూరి శేఖర్, చింతల సురేష్ , రంగ సురేష్, అవుసలి బ్రహ్మయ్య, అవుసలి ప్రభాకర్, అయ్యప్ప రాంబాబు, చాపల వెంకటేశం, ఆల్లె గోపాల్, నరసింహ, మచ్చ కార సంఘం సభ్యులు, అల్లె యాదగిరి, అంతం శీను, జలగరి యాదగిరి, అరిగే రాములు, పడిగ మహేందర్, డాకూరి నాగరాజు, ఆలయ పూజారి సిద్ధప్ప, భద్రప్ప, ప్రశాంత్, కిరణ్, మహేష్, సాయి మరియు కమిటీ సభ్యులు ఊరి పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండలు మండుతున్న ఉపాధి

# కూలీలకు టెంట్‌లు వేయని ఫీల్డ్ అసిస్టెంట్లు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 13:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం, ఎర్రవల్లి మండలం,ఐజ మండలం, అలంపూర్ మండలం,రాజోలి మండలం,మానవపాడు మండలం, ఈ మండలాలకు సంబంధించినటువంటి గ్రామాల్లో ఉపాధి పని చేస్తున్న వ్యక్తులకు ఒక టెంటు సౌకర్యం లేదు, నీల సౌకర్యం లేదు, ఫస్ట్ ఎయిడ్ సంబంధించినటువంటి సామాగ్రి లేదు,ఇవన్నీ లేకుండానే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పని పనిచేస్తున్నారు. ఇలా మండుటెండలో పనిచేయడం వల్ల ప్రజలు ఎండ దెబ్బ కొట్టి వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో చాలామంది హాస్పటల్ లో ఉన్నారు ఇలా అవుతున్న కూడా ఏమాత్రం పట్టించుకోని ఫీల్డ్ అసిస్టెంట్లు వీరి పైన పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపాధి పని చేస్తున్నవారు కోరుతున్నారు. మరియు డ్డేపల్లి మండలం జూలకల్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు శనివారం అధికారులు టెంట్ లను ఏర్పాటు చేశారు.వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఉపశమనం కలిగించేందుకు పనిచేసే ప్రాంతంలో ఎండ తగలకుండా పై భాగాన టెంట్ లను ఏర్పాటు చేశారు.అన్ని గ్రామాలకు మంజూరయ్యేలా చూస్తామని ఉపాధి అధికారులు పేర్కొన్నారు.



# క్రిష్ణా మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం

## – తప్పకుండా మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్









**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం హిందూపూర్ గ్రామంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన క్రిష్ణా,మాగనూర్ మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి సన్నాక సమావేశానికి మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నె.శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,నారాయణపేట, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యకర్తల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కల్వకుర్తి గద్వాల్ నేతాలను కాకుండా మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి స్థానిక నేత మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని, మాయ మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే మన మహబూబ్ నగర్ పరిధిలోని ఏడు మంది ఎమ్మెల్యేలు గెలిచినట్టేనని, భవిష్యత్తులో మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందనీ కార్యకర్తలు తొందరపడి తపుడు నిర్ణయాలు తీసుకోవద్దనీ,పిలిస్తే పలికే నాయకులు బీఆర్ఎస్ నాయకులనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,2019 లో నన్ను బీఆర్ఎస్ ఎంపిగా ప్రజలు గెలిపించారని, కష్టకాలంలో కేసిఆర్ వెంట నడవాలని,చిన్న చిన్న పొరపాట్ల వల్ల బీఆర్ఎస్ ఓడిపోయిందనీ,కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాడనీ,కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామిలో ఒక్క హామీ కూడా నేరవేర్చలేదనీ,బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మాగనూర్ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడులు

- సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
- 38 కేసులు నమోదు, 1,21,27,120/- నగదు రూపాయలు
13 కేజీల సిల్వర్, 70 తులాల బంగారు ఆభరణాలు, 490 డాక్యుమెంట్లు స్వాధీనం
- ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ





**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లాలో అనుమతులు లేకుండా, అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ లుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న 38 మందిపై కేసులు నమోదు చేశారు , 1,21,27,120/ నగదు,490 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 13 కేజీల సిల్వర్, 70 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. .ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర ఆర్థిక పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను విచ్ఛిన్నం చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు సూచించారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100, సమాచారం ఇవ్వొచ్చు అన్నారు.లేదా స్థానిక పోలీసులకు, డయల్100 కు పిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి ప్రజలకు బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదంతో అణచివేస్తామని తెలిపారు. అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బీఐ నియమ నిబంధనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్ధంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ హెచ్చరించారు. పై కేసులలో దర్యాప్తు కొనసాగుతుంది పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదు

- రేపు హుస్నాబాద్‌లో దీక్ష - కార్యకర్తలందరూ తరలిరావలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



**హుస్నాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని దీక్ష చేయనున్నట్లు తెలిపారు. అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి సర్కారు దగా చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలు బూటకమేనని తేలిపోయిందన్నారు. రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, కరువు కవల పిల్లలని, అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోతు న్నాయన్నారు. పంట నష్టపరిహారాన్ని ఎకరాకు రూ. 25వేల ఇచ్చి రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్న తికోసం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించేది నరేంద్ర మోదీ అని, ఈసారి 400 పార్లమెంటు సీట్లు గెలిచి ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించబోతు న్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటులో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇంత వరకు కూడా ఎంపీ అభ్యర్థిని ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హుస్నాబాద్ లో చేపట్టనున్న దీక్షకు నియోజకవర్గ కార్యకర్తలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్యం నుంచి ఉన్న పార్టీ కాంగ్రెస్

- పది సంవత్సరాలు బిజెపి అధికారంలో ఉన్న సంక్షేమం ఎక్కడ ఉంది...?
- రాముడు అందరి దేవుడు రామునితో రాజకీయం వద్దు
- రామ మందిర నిర్మాణంకు అందరం చెందా ఇచ్చాము మందిరం అందరిదీ
- కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తిపరుడు నేను కష్టపడుతూ వచ్చిన
- కరోనా సమయంలో ప్రతి ఊరిని సందర్శించిన
- నేను ఉన్నది పేదలకు సేవ చేయడం కోసమే - చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ రంజిత్ రెడ్డి
- అత్యధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నవాబుపేట్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన సభకు మండల పరిధిలోని అనేక గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం నుంచి ఉన్నటువంటి పార్టీ అని ఈ కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పరిపాలన అనంతరం భారతదేశ అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ఆ క్షణం నుంచే పాటుపడడం జరిగిందన్నారు. భారతదేశ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఘనత దక్కుతుందన్నారు. బిజెపి పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏమి సంక్షేమం చేసిందని ప్రశ్నించారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి అధికారం కోసమే తప్ప ఏ సంక్షేమాలు చేసిందో మీరే గుర్తుంచుకోవాలన్నారు. హిందూ మతం పేరిట చేస్తున్న రాజకీయాలను గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సంక్షేమం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని గ్యాస్ ధర 500 200 యూనిట్ల కరెంటు బిల్లు ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించుకుందన్నారు. పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల ప్రజలు కన్నీటి చుక్క రాలకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో మరి చేయని సంక్షేమాలు ఇప్పుడు ఎలా చేస్తుందని ఎలా నమ్ముతారన్నారు. రాముడు అందరికీ దేవుడు. బిజెపికి ప్రత్యేకమైన దేవుడు కాదని రామ మందిర నిర్మాణం కోసం ఇక్కడున్న ప్రతి ఒక్కరం చందా ఇచ్చామన్నారు. ఈ మందిరము ఇక్కడున్న మన అందరిదీ ఇది ఏ ఒక్కరి సొంతం కాదన్నారు. బిజెపి రాముని పేరు చెప్పి రాజకీయం చేయడం సరియైనది కాదన్నారు. రాముడు అందరి దేవుడు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే మా సంక్షేమమని ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తిపరుడు వారికి అపోలో హాస్పిటల్ అటువంటి బిజినెస్ లు ఉన్న వ్యక్తి, డబ్బున్న వ్యక్తిని తెలిపారు. నేను మాత్రం కష్టపడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భావిస్తూ ప్రజల యొక్క అభివృద్ధి నా అభివృద్ధిగా భావిస్తూ ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకొని మీ అందరి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కరోనా సమయంలో కూడా నేను ప్రతి గ్రామాన్ని సందర్శించి వారి మంచి చెడులను తెలుసుకొని ఓదార్చడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వంలో కొండ విశ్వేశ్వర్



రెడ్డిని కలవాలంటే అపాయింట్మెంట్ తీసుకోవాలన్నారు. కానీ నేను అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆపదలో ఉన్న చాలామంది ఈ సహాయం లేకుండా నిరుత్సాహంగా ఉన్నటువంటి వారందరి కోసం ఎంతో కృషి చేశానన్నారు. భర్త లేని స్త్రీలకు ఏ దిక్కుతోచని కుటుంబాలకు సహాయం అందించి అభివృద్ధి నా ధ్యేయంగా భావించాను అన్నారు. నేను ఉన్నది పనిచేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారికి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అదే విధంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి దశలో పయనించే విధంగా నా వంతు బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భారత్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళల కోసం ఉచిత బస్సును కల్పించారని 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీలో పది లక్షలు ఇండ్లు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేయడం జరిగిందన్నారు. ఇంత సాహసం ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు చేయలేదన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ యొక్క ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ కూడా ఆశీర్వదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భారత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు మెంబర్ సత్యనారాయణ రెడ్డి, టిపిసిసి సెక్రెటరీ సురేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటా రెడ్డి, నవాబుపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, నవాబుపేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే

- కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ లీకులతో నడుస్తుంది
- 10 ఏళ్ల అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు







**దౌల్తాబాద్/ రాయపోల్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ది చెప్పాలని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి లతో కలిసి మాట్లాడారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమీ లేదని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు..నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారన్నారు.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు..మాయ మాటల రఘునందన్ రావు గురించి దుబ్బాక ప్రజలకు తెలుసన్నారు. 6 గ్యారంటీల పేరు న అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ. 500 బోనస్ ఏమైందన్నారు మిరుదొడ్డి లో మహిళా రైతులతో మాట్లాడానని, వొడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయిందన్నారు.మహాలక్ష్మి ద్వారా రూ. 2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారు..జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన పి వెంకట్రామరెడ్డి మీకు సుపరిచితుడే నని, ఇక్కడి అభివృద్ధి లో.కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. గతంలో దుబ్బాకలో అనాధలు రాధా రాధికలకు అండగా ఉండి, విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు.. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వొచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు.

**ఉద్యమాల గడ్డ దుబ్బాక**
**పార్లమెంటు ఎన్నికల్లో దుబ్బాక సత్తా చాటాలి**
**మాయ మాటల రఘునందన్ కు బుద్ది చెప్పాలి**
**100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**
**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

ఉద్యమాల గడ్డ దుబ్బాకలో మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డికి ఘన విజయం అందిద్దామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. దుబ్బాక అంటే మొదటి నుండి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్ రావు ల అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు..సిద్దిపేట జిల్లాలోనే కేసీఆర్, హరీశ్ రావు లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మెదక్ ఉప ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకమన్నారు..ఇప్పటికే. కాంగ్రెస్ అభ్యర్థి కి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థి కి ఆపార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు.. మాయ మాటలు చెప్పే రఘునందన్ ను రెండు సార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు..బూటకపు హామీలు చెప్పి అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు..యువత కు అండగా ఉంటామన్నారు..

**ఎడ్లు, నాగలి ఇస్తామని మోసం చెయ్యలే**
**మాట తప్పెటోన్ని కాదు**
**ప్రభాకరన్నతో కలిసి జోడెడ్లలా పనిచేస్తాం**
**మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి**

ఎడ్లు బండి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని దోఖా చెయ్యలేదని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేసి అండగా ఉంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి హామీ ఇచ్చారు. దుబ్బాక గడ్డ అంటే ఉద్యమాల గడ్డ అని, ఇక్కడ నరనరాన తెలంగాణ రక్తం ఉరుకలెత్తుతుందన్నారు .. ఆశీర్వదిస్తే దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తో కలిసి దుబ్బాక అభివృద్ధి కి జోడెడ్లలా పనిచేస్తానన్నారు.సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాకను అభివృద్ధి లో ధీటుగా మలుస్తామన్నారు. రెండు మార్లు ఎంపీ గా, ఒక సారి ఎమ్మెల్యే గా ప్రభాకర్ రెడ్డి కి ఘన విజయం అందించిన దుబ్బాక ఓటర్లు తనకు సైతం ఆశీస్సులు అందించాలన్నారు..

ఏడున్నర ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా మీలో ఒకడిగా పనిచేశానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, నాటి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల సహకారం తో దేశం లోనే సిద్దిపేట జిల్లాను టాప్ 10 లో నిలపడం జరిగిందన్నారు..ట్రస్టు ద్వారా దుబ్బాక యువతకు కోచింగ్, వృత్తి నైపుణ్య శిక్షణ అందించి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిలువ నీడనవుతానన్నారు..ఒక ఉద్యోగిగా కుటుంబానికి ఉద్యోగ అవసరం ఎలా ఉంటుందో తెలుసన్నారు..నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులకు, నిరుపేదలకు కేవలం ఒక్క రూపాయితో సేవలు అందిస్తామన్నారు....ఇంటింటికి ఒక కేసీఆర్ లా పనిచేసి ఘన విజయం అందించాలని కోరారు..కార్యక్రమంలో టీ ఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి సీనియర్ నాయకులు మనోహర రావు, రొట్టె రాజమౌళి పంతులు, నమిలే భాస్కరా చారి, కత్తి కార్తీక, యూత్ నాయకులు సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్ రెడ్డి, ఖలీల్, రాజేందర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండలం ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పట్నం భూపాల్ మాట్లాడుతూ.. సమ సమాజం కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన సేవలు ఎనలేనివని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రాసి, ప్రజలందరికీ హక్కులను కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, గొప్ప సంఘసంస్కర్త అని అంబేద్కర్ గురించి, భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవయ్య, సురేందర్, రమేష్, పద్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంకా ప్రారంభం కాని యోగ శిక్షణ కేంద్రం



**నవాబుపేట్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల కేంద్రంలోని ఆయుష్ వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగశాలలో ఇప్పటివరకు యోగ శిక్షణ అందించడానికి ఒక్కరు కూడా లేరని మండల కేంద్రంలోని ప్రజలు అంటున్నారు. యోగశాలను ఏర్పాటు చేసి సుమారు 6 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరిని కూడా నియమించకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాల కోసం ఏర్పాటుచేసిన ఈ యోగా శాలలో ప్రభుత్వము స్పందించి ఒక సిబ్బందిని నియమించాలని అంటున్నారు. యోగ ద్వారా కూడా కొన్ని రకాల వ్యాధులు కూడా నయమయ్యే అవకాశం ఉందని, ఉన్నత స్థాయి అధికారులు స్పందించి యోగా శిక్షణ అందించేందుకు ఒకరిని నియమించాలని ప్రజలు అంటున్నారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

- ఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డి



**కంగ్టి,నారాయణ ఖేడ్, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)** మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని నారాయణఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో సామాజిక ఉద్యమ సేవ బ్లడ్ డోనర్స్ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎస్సై విద్యాచరణ్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు ముజాహిద్ చిస్తి ని అభినందించారు.. ప్రాణం విలువ తెలిసినవారు రక్తదానం చేయగలరని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా మహనీయులకు ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు కొట్టారి నరసింహులు , నా.ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్ చిస్తి, సామాజిక సేవకర్త బ్లడ్ డోనర్స్ ఓం ప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాన్సిరాం, అర్జున్, మహిళ సంఘాల నాయకులు వీణ కుమారి ,సత్తెమ్మ, శశికళ, ఏఐటీయూసీ నాయకులు ఆనంద్, చిరంజీవి ,అశోక్, సామాజిక సంఘాల నాయకులు సంజీవులు, రాజ్ కుమార్, తుకారాం ,మోహన్, దేవిదాస్, పుండరీకం, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు

# నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మైనార్టీ బి ఆర్ ఎస్ నాయకులు దావుద్,మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు బాసంపల్లి స్వామి గౌడ్,కమలయ్యగారి రాములు,కంటాల నాగయ్య గుప్తా,లస్కర్ పాండు,అనిల్, కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు, చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎత్తేశాం అతని బృందం 20 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు,అలాగే శభాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి యాదగిరి అతని 20 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు,వీరందరినీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలహీన వర్గాల బిడ్డ నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు

